నాణ్యమైన సేవలు అందించాలి

మాట్లాడుతున్న ఎన్‌పీ వేణుగోపాలాచారి

దుగ్గొండి, అక్టోబర్ 16: విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఫోరం చైర్మన్ ఎన్‌పీ వేణుగోపాలాచారి సూచించారు. గిర్నిబావి సెక్షన్ పరిధిలోని రేఖంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో బుధవారం వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధిక లోడ్‌లు, బిల్లుల్లో లోపాలు, లో వోల్టేజీ, క్యాటగిరీ మార్పులు తదితర అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. అనంతరం వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వినియోగదారుల సమస్యల పరిష్కరానికి టోల్‌ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేయాలని కోరారు. కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ కె.రమేశ్, ఫైనాన్స్ మెంబర్ ఎం.రామరావు, ఎస్ఈ మధుసూదన్, డీఈ శ్రీధర్, ఏడీఈలు లక్ష్మణ్, శ్రీధర్, రాజేశ్, ఏఈలు, సబ్ ఇంజినీర్లు, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు. అనంతరం ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు తొగర్రాయిలో విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మధుసూదన్ మాట్లాడుతూ నేరుగా రైతుల వద్దకు వెళ్లడం వల్ల సమస్యలు తెలుస్తాయన్నారు. ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన పంపుసెట్లనే రైతులు వాడాలని కోరారు. దీనివల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడకుండా కాపాడుకోవచ్చన్నారు.

నాడు విద్యార్థి.. నేడు ఉపాధ్యాయుడు

నాడు చదువుకున్న పాఠశాలకే టీచర్‌గా వెంకటేశ్వర్లు

హెచ్ఎంకు రిపోర్టు చేస్తున్న వెంకటేశ్వర్లు

ఖానాపురం, అక్టోబర్ 16: ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో బుధరావుపేటకు చెందిన పోతుగంటి వెంకటేశ్వర్లు స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. అయితే, తాను విద్యాబుద్ధులు నేర్చుకున్న స్వగ్రామంలోని పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా నియమితులయ్యాడు. ఈ మేరకు బుధవారం ఆయన విధుల్లో చేరాడు. గ్రామానికి చెందిన పోతుగంటి అమృత-మదనాచారి దంపతుల కుమారుడు వెంకటేశ్వర్లు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్వగ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించాడు. ఎమ్మెస్సీ, బీఎడ్ పూర్తి చేసి కొంతకాలం బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో హెచ్‌వోడీగా పని చేశాడు. ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఇంగ్లిష్‌లో జిల్లాస్థాయిలో 4వ ర్యాంక్, సోషల్‌లో 7వ ర్యాంక్ సాధించి రెండు ఉద్యోగాలకు అర్హత సాధించాడు. సోషల్ స్కూల్ అసిస్టెంట్ ఎంచుకోవడంతో తాను చదువుకున్న బుధరావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకే పోస్టింగ్ రావడంతో గ్రామస్తులు అభినందించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నాకు క్లుంటయిన గోలి సౌమ్య గారి తండ్రియైన గోలి ప్రతాప్‌రెడ్డి గారికి వారసత్వంగా సంక్రమించినటువంటి ఇ.నెం. 1-34/2/3 గల ఇల్లు ఇతర కుటుంబ సభ్యుల మోసపూరితమైన మాటలను నమ్మివారి పేరున రిజిస్ట్రేషన్ చేయుటకు సమాయత్తమైనట్టు నిర్దిష్టమైన సమాచారం ఉన్నందున ఈ పత్రికా ప్రకటన చేయునైనది. కావున సమస్త ప్రజానీకానికి హెచ్చరించునది ఏమనగా, మరియాపురం, ఊకల్లు గ్రామంలోని ఇ.నెం. 1-34/2/3 గల ఇల్లును ఎవరుగాని కొనుగోలు చేయవద్దని, గ్రామపంచాయతీ రికార్డులలో మార్పు చేసుకోకూడదని తెలియజేయునైనది. ఒకవేళ ఏలాంటి లావాదేవీలు చేసినా వారే చట్టరీత్యా భాధ్యులౌతారని తెలియజేయునైనది.
జనగామ, తేది. 16-10-2024
ఇట్లు **చిలువేరు సుధీరంజన్** అడ్వకేట్,
ఇ.నెం. 1-2-349/B, జనగామ.
సెల్: 9849425165

దరఖాస్తుల ఆహ్వానం

కాశీబుగ్గ, అక్టోబర్ 16: నెహ్రూ యువకేంద్ర వరంగల్ ఉమ్మడి జిల్లాల యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేందుకు యువజన సంఘాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువకేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేశ్ తెలిపారు. ఉమ్మడి జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయస్సు 18 ఏళ్ల నుంచి 29 ఏళ్లలోపు ఉండాలని సూచించారు. ఆసక్తిగల వారు ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలు, యువజన సంఘం ప్రతులను తీసుకుని హనుమకొండలోని నెహ్రూ యువకేంద్ర కార్యాలయంలో ఈ నెల 19లోగా నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 0870-2958776 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

CHANGE OF NAME
★ I, **METTU CHANDRAMOULI** (New Name) Previously Called **METTA CHANDRA MOULI** (Old Name) R/o H.No. 23-6-95/2/7, Durga Devi Colony, Near Kakatiya Gardens, Hunter Road, New Shayampet, Hanumakonda Dist.-506001. TG. India and Solemnly Declare.
NTW-000

CHANGE OF NAME
I, the undersigned **ANKALLA VANITHA** (New Name), previously called **ANKALLA ANITHA** (Old Name), and residing at H.No. 3-160, Venkatraopalli B, Tekumatla Mdl, Jayashankar Bhupalpally Dist, 506356, Telangana State, India, and solemnly declare.

CHANGE OF NAME
★I, **NELLURI LAKSHIMI** (New Name), previously called **SIRIKONDA LAKSHIMI** (Old Name), and R/o H.No. 1-7-847, Shanthi Nagar, Opp. Warangal Public School, Hunter Road, Hanamkonda (Mdl), Hanumakonda Dist., TG., India, and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వైద్యులు నిర్లక్ష్యం వీడాలి

- సీహెచ్‌సీ డాక్టర్ల పనితీరుపై కలెక్టర్ సత్యశారద ఆగ్రహం
- రికార్డులు, హాజరు పట్టికల పరిశీలన
- సిబ్బందికి హెచ్చరికలు జారీ

దవాఖానలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

వర్ధన్నపేట, అక్టోబర్ 16: నిత్యం అందుబాటులో ఉంటూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన డాక్టర్ల పనితీరుపై కలెక్టర్ సత్యశారద ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించడంతోపాటు ఆసుపత్రి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే, ఆసుపత్రిలో పేషెంట్లతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వైద్యులు విధుల ప్రకారం రాకుండా ఇష్టానుసారంగా వస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో కేవలం ప్రసూతి సేవలు మినహా ఇతర వైద్య సేవలు అందడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా వైద్యులు పూర్తిస్థాయిలో ఉన్నా ఆసుపత్రిలో తూతూ మంత్రంగా విధులు నిర్వర్తిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో కలెక్టర్ వైద్యులను మందలించడంతోపాటు విచారణ జరిపిస్తానని తెలిపారు. అంతేకాకుండా ఇతర పొరపాట్లను కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, ప్రజల అవసరాలను గుర్తించి ఏరియా ఆసుపత్రిగా మార్చేందుకు గత ప్రభుత్వం జీవో కూడా జారీ చేసింది. అయితే, వైద్య సిబ్బంది మాత్రం సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే, రోగులు, వారి కుటుంబ సభ్యులు కూడా అనేక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ సత్య శారద హామీ ఇచ్చారు. ఆమె వెంట తహసీల్దార్ విజయ్‌సాగర్, అధికారులు ఉన్నారు.

'పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి'

ఖిలావరంగల్/కరీమాబాద్, అక్టోబర్ 16: మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్‌బీ, పీడీఎస్‌యూ వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శివనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘాల నేతలు ల్యాదల్ల శరత్, పెండ్యాల సతీశ్, ఎండీ సుల్తానా మాట్లాడారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ ఈ నెల 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలు నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. దీనివల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అలాగే, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఉర్సు గుట్ట వద్ద ఉన్న కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యార ప్రశాంత్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు. వారి వెంట శివకుమార్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, కిరణ్, కృష్ణ ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నెక్కొండ, అక్టోబర్ 16: అప్పల్‌రావుపేటలో టాస్క్‌ఫోర్స్, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి రైస్‌మిల్‌లో రూ. 52,000 విలువైన 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. గ్రామంలోని గోనె ఆనందం రైస్‌మిల్ వద్దకు బుధవారం ఉదయం వెళ్లినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. రామన్నకుంటకు చెందిన కొంతమంది వ్యక్తులు అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని టీవీఎస్ ఎక్స్‌ఎల్స్‌పై తీసుకొచ్చి అమ్ముతుండగా పట్టుకున్నామన్నారు. గోనె ఆనందంతోపాటు గుగులోత్ రవి, బానోత్ నెహ్రూ, బానోత్ విజయ్, బానోత్ తిరుపతి, బానోత్ సురేశ్, గుగులోత్ గణేశ్, గుగులోత్ శ్రీను, గుగులోత్ వెంకన్నపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. పీడీఎస్ బియ్యం, ఎనిమిది టీవీఎస్ ఎక్స్‌ఎల్స్‌ను సీజ్ చేసినట్లు చెప్పారు.

ఎంజీఎం మార్చురీలో ధరణికి నివాళులర్పిస్తున్న పెద్ది స్వప్న

ధరణి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

నల్లబెల్లి, అక్టోబర్ 16: విద్యుదాఘాతంతో మృతి చెందిన మహిళా కానిస్టేబుల్ జోరిక ధరణి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న డిమాండ్ చేశారు. పెద్ది స్వప్న బుధవారం ఎంజీఎం ఆస్పత్రికి చేరుకొని ధరణి మృతదేహం వద్ద నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే, మండలకేంద్రంలో దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు భట్టు సాంబయ్య ఆధ్వర్యంలో ఉద్యమకారులు ధరణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెద్ది స్వప్న వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, గుమ్మడి వేణు, నాయకులు ఉన్నారు.

పనుల గుర్తింపులో పారదర్శకత పాటించాలి

కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 16: ఉపాధిహామీ పనుల గుర్తింపులో పారదర్శకత పాటించాలని ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు అన్నారు. రాజేశ్వర్‌రావుపల్లిలో బుధవారం ఈజీఎస్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనుల గుర్తింపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పత్తి చేనులో కూలీలను కలిసి ఉపాధి పనులను వినియోగించుకోవాలని సూచించారు.

ఉపాధి పనులపై సమీక్ష

గీసుగొండ: మండలంలో ఈజీఎస్ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి అందరికీ పనులు కల్పించాలని ఎంపీడీవో కమలాకర్ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ పథకంపై సమీక్షించారు. కూరగాయల పంటల సాగు కోసం రైతులను ప్రోత్సహించాలని సూచించారు. సమీక్షలో ఎంపీవో ప్రభాకర్, ఏపీవో చంద్రకాంత్ పాల్గొన్నారు.

గుట్కా, అంబర్ ప్యాకెట్ల స్వాధీనం

నర్సంపేట/దుగ్గొండి, అక్టోబర్ 16: పట్టణంలో గుట్కా, అంబర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రమణమూర్తి తెలిపారు. అమరవీరుల స్తూపం సమీపంలోని మనోహర్ కిరాణంలో అక్రమంగా రూ. 10,700 విలువైన అంబర్, గుట్కా ప్యాకెట్లను నిల్వ చేయగా, విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చెప్పారు. ఆయన వెంట ఎస్సై రవికుమార్ ఉన్నారు. అలాగే, దుగ్గొండి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు గిర్నిబావిలోని లావణ్య కిరాణా షాపులో రూ. 7,500 విలువైన గుట్కా, అంబర్ ప్యాకెట్లను పట్టుకొని నిర్వాహకుడు గొట్టిముక్కుల భాస్కర్‌పై కేసు నమోదు చేశారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన ప్రేమజంట

నర్సంపేట, అక్టోబర్ 16: పట్టణానికి చెందిన గడ్డం వంశీ, రంగారెడ్డి జిల్లాకు చెందిన శివాని ప్రేమ వివాహం చేసుకుని బుధవారం పోలీసులను ఆశ్రయించారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల మండలం కందుకూరు గ్రామానికి చెందిన శివాని వంశీతోపాటు హైదరాబాద్‌లో అమేజాన్ ప్యాకింగ్ సెక్షన్‌లో పని చేస్తోంది. వీరి పరిచయం ప్రేమగా మారడంతో ఈ విషయాన్ని యువతి తన తల్లిదండ్రులకు చెప్పింది. వారు నిరాకరించడంతో ఈ నెల 15న ఇద్దరు హైదరాబాద్ నుంచి నర్సంపేటకు వచ్చారు. సాయిబాబా ఆలయంలో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత స్టేషన్‌కు చేరుకుని పోలీసులను ఆశ్రయించి రక్షణ కల్పించాలని కోరారు.

తల్లిదండ్రులు మందలించడంతో బాలిక అదృశ్యం

నల్లబెల్లి, అక్టోబర్ 16: తల్లిదండ్రులు మందలించడంతో బాలిక అదృశ్యమైనట్లు ఎస్సై ప్రశాంత్‌బాబు తెలిపారు. బుచ్చిరెడ్డిపల్లెకు చెందిన మహ్మద్ జ్యోతి, అబ్జల్‌పాషా దంపతుల కుమార్తె రుద్రగూడెంలో పదో తరగతి చదువుతున్నది. దసరా సెలవులకు ఇంటికి రావడంతో ఓ వ్యక్తి విద్యార్థినికి పదే పదే ఫోన్ చేశాడు. దీంతో తల్లిదండ్రులు మందలించడంతో ఈ నెల 11న రాత్రి బాలిక ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. బుధవారం తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించాలి

మేయర్ గుండు సుధారాణి

అధికారులతో సమీక్షిస్తున్న మేయర్ సుధారాణి

వరంగల్, అక్టోబర్ 16: ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం కార్పొరేషన్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలనపై వార్డు అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. గ్రేటర్‌లో 12 బృందాలను ఏర్పాటు చేసి ఈ ప్రక్రియ చేపట్టినప్పటికీ ఆశించిన మేరకు అధికారులు భాగస్వామ్యం కావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం 80 వేల దరఖాస్తులు పరిశీలించాలన్నారు. ఒక్కో వార్డు అధికారి 1400 దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలన్నారు. వార్డు అధికారులకు కౌన్సిల్ హాల్‌లో శిక్షణ ఇచ్చారు. అలాగే, బల్దియా కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో కలిసి ఆమె ట్రేడ్ లైసెన్స్, పారిశుధ్య నిర్వహణపై సమీక్షించారు. నగరంలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలని మేయర్ సూచించారు. అలాగే, ఇందిరా మహిళా శక్తి పథకంపై బ్యాంకర్లు, మెప్మా అధికారులతో సమీక్షించారు. పథకంలో భాగంగా మహిళా సంఘాలకు జాప్యం లేకుండా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. అంతేకాకుండా దీపావళి పండుగ సందర్భంగా ఉర్సు రంగలీలా మైదానంలో 30న నిర్వహించే నరకాసుర వధ ఉత్సవానికి బల్దియా ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని కోరుతూ మేయర్ సుధారాణిని కార్పొరేషన్‌లో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి నేతృత్వంలో ప్రతినిధులు కలిశారు.

దోమలను లార్వా దశలోనే నిర్మూలించాలి

వైద్య ఆరోగ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య

వైద్య సిబ్బందికి సూచనలు చేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య

నర్సంపేటరూరల్, అక్టోబర్ 16: మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు కారణమైన దోమలను లార్వా దశలోనే నిర్మూలించాలని వైద్య ఆరోగ్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య సూచించారు. మండలంలోని భాంజీపేట పీహెచ్‌సీ పరిధిలోని నాగుర్లపల్లిలో డెంగ్యూ కేసు నమోదు కాగా, వైద్య సిబ్బంది బుధవారం నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో దోమల మందును పిచికారీ చేసి, నిల్వ ఉన్న మురుగు నీటిని తొలగించారు. అలాగే, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని నాగయ్య సందర్శించి వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు పూర్తిస్థాయిలో అదుపులోకి రాలేదని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద, హెచ్ఈవో అజయ్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ మురళి, వైద్య, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజీఎం ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స

మహిళ గొంతుభాగం నుంచి థైరాయిడ్ కణతి తొలగింపు

శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యుల బృందం

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 16: ఎంజీఎం దవాఖానలో బుధవారం అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి మహిళకు ప్రాణం పోశారు. సూపరింటెండెంట్ డాక్టర్ చిలుక మురళి తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలకేంద్రానికి చెందిన జన్న వరలక్ష్మి(46) పదేళ్లుగా గొంతుభాగంలో థైరాయిడ్ కణతి సమస్యతో బాధపడుతోంది. ఇటీవల కణతి పరిమాణం పెరగడంతో ఆహారం, శ్వాస తీసుకోవడం కష్టంగా మారింది. ఆమె ప్రైవేట్ హాస్పిటళ్లను సంప్రదించగా చేతులెత్తేశారు. చివరకు ఎంజీఎం వైద్యులను సంప్రదించడంతో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ వినోద్‌కుమార్ దుస్సా వైద్య బృందం బుధవారం శస్త్రచికిత్స నిర్వహించి 24 సెంటీ మీటర్ల వ్యాసం, సుమారు కేజీ బరువు ఉన్న థైరాయిడ్ కణతిని తొలగించారు. ప్రస్తుతం బాధితురాలి ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే కోలుకుంటుందని వైద్యులు తెలిపారు. సూపరింటెండెంట్ వైద్య బృందాన్ని అభినందించారు. తన భార్య ప్రాణాలు కాపాడిన వైద్యులకు భర్త గట్టయ్య కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలలకు తాజా కూరగాయలు అందించాలి

సమీక్షలో జడ్పీ సీఈవో రాంరెడ్డి

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో రాంరెడ్డి

సంగెం, అక్టోబర్ 16: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి తాజా కూరగాయాలు అందించేలా హెచ్ఎంలకు కార్యదర్శులు సహకరించాలని జడ్పీ సీఈవో రాంరెడ్డి సూచించారు. కుంటపల్లి, వెంకటాపూర్‌లోని లైబ్రరీలను బుధవారం ఆయన పరిశీలించి మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో సమీక్షించారు. ప్రతి గ్రామంలో కూరగాయలు పండించే రైతులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలకు అందించేలా సహకరించాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాసర్ల రవీందర్ పాల్గొన్నారు.

'18 శాతం తేమ ఉన్న పత్తిని కొనాలి'

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు

ఖిలావరంగల్, అక్టోబర్ 16: పత్తిలో తేమను 18 శాతంగా నిర్ణయించి కొనుగోలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) జిల్లా కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణిని కలిసి వినతిపత్రం అందజేశారు. అధిక వర్షాల వల్ల పత్తికి తెగుళ్లు సోకి దిగుపడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. సీసీఐ 12 శాతంలోపు తేమ ఉంటేనే కొనుగోలు చేస్తామని ప్రకటించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సీసీఐ మద్దతు ధర రూ. 7525 ప్రకటించి కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు మద్దతు ధర కంటే రూ. 2 వేలు తగ్గించి కొంటున్నారని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు సోమిడి శ్రీనివాస్, రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, సూదమల్ల భాస్కర్, ఆబర్ల రాజన్న, ఐత నగేశ్, నున్న అప్పారావు పాల్గొన్నారు.

పంటలకు దక్కని మద్దతు

ధర లేక ఆందోళనలో రైతులు

పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలు

కాశీబుగ్గ, అక్టోబర్16 : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో వివిధ రకాల పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర లభించక రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టినా ఆశించిన దిగుబడి రాలేదని, దీనికి తోడు గిట్టుబాటు ధరలు దక్కడం లేదంటున్నారు. ముఖ్యంగా పత్తి క్వింటాకు రూ.7,521 కనీస మద్దతు ధర కాగా బుధవారం గరిష్ఠంగా రూ.7,060, మధ్య రకానికి రూ. 6,450, కనిష్ఠంగా రూ. 5 వేలు పలికింది. మక్కలకు గత నెలలో క్వింటాకు రూ. 3 వేలకు పైగా ధర పలికింది. ప్రస్తుతం మద్దతు ధర క్వింటాకు రూ. 2,225 ఉండగా అత్యధికంగా రూ. 2,311, కనిష్ఠంగా రూ. 1,921, పెసరకు మద్దతు ధర రూ. 8,682 కాగా, అత్యధికంగా రూ. 6,450, మధ్య రకం రూ. 5,312, కనిష్ఠంగా రూ. 1,569, పల్లికాయ మద్దతు ధర రూ. 6,783 ఉండగా, అత్యధికంగా రూ. 6,640, మధ్యరకం రూ. 5,500, కనిష్ఠంగా రూ. 5 వేలు ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. అలాగే కందులకు మద్దతు ధర రూ.7,550 ఉండగా అత్యధికంగా రూ. 6,959, కనిష్ఠంగా రూ. 5,659, మినుములు రూ.7,400 మద్దతు ధర ఉండగా, రూ. 2,069 పలికినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి.

మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ మురళి

ఘనంగా ప్రపంచ అనస్థీషియా దినోత్సవం

వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 16: ప్రపంచ అనస్థీషియా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో అనస్థీషియా పితామహుడు విలియం టీజీ మోర్టన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంజీఎం అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ చిలుక మురళి హాజరై మాట్లాడుతూ వైద్య రంగంలో అనస్థీషియా విభాగం పాత్ర చాలా ముఖ్యమన్నారు.